అభివృద్ధి పథంలో అటవీ గ్రామాలు

- ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలు
- రూ.1.23 కోట్లతో అభివృద్ధి పనులు
- సంక్షేమ పథకాల ద్వారా రూ.9,03,49,599 లబ్ధి

ఆ అటవీ ప్రాంత గ్రామాలు ఇదివరకు అభివృద్ధి అంటే ఏమిటో ఎరగవు. సంక్షేమ పథకాలు కూడా అందరికీ అందేవి కావు. మట్టి, గతుకుల రోడ్లే దిక్కు. గత ప్రభుత్వాలు ఈ గ్రామాలను పూర్తిగా విస్మరించాయి. జగనన్న పాలనలో అన్ని గ్రామాలూ సమగ్రాభివృద్ధి పథంలో పయనిస్తున్నాయి. సంక్షేమం – అభివృద్ధితో అమగొండపాళ్యం పంచాయతీలో నవశకం మొదలైంది.

ప్రశాంతి నిలయం: అమగొండపాళ్యం పంచాయతీ అటవీ ప్రాంతానికి ఆనుకుని ఉంది. పంచాయతీ పరిధిలో అమగొండ పాళ్యం, బొంతపల్లి, రాగెప్ప గారిపల్లి ఉన్నాయి. ఇక్కడ అభివృద్ధి గురించి గత ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించాయి. మౌలిక సదుపాయాలకు నోచుకోక.. అభివృద్ధి జాడ కానరాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక పంచాయతీకి మహర్దశ పట్టినట్టయ్యింది. గ్రామంలో రూ.40 లక్షలతో సచివాలయం, రూ.21.80 లక్షలతో ఆర్‌బీకే భవనం, రూ.17.50 లక్షలతో వెల్‌నెస్ సెంటర్ మంజూరైంది. ఇప్పటికే 80 శాతం మేర పనులు పూర్తయ్యాయి. 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం ద్వారా రూ.10 లక్షలతో సీసీ రోడ్లు వేశారు. పాడి రైతుల కోసం రూ.19.62 లక్షలతో బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ నెలకొల్పారు. ఈ ఏడాది రూ.9.95 లక్షలతో సీసీ రోడ్లు నిర్మించారు. 2019–20లో రూ.15 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు వేశారు. సహకార శాఖ తరఫున రైతు పండించిన పంటలను అత్యవసర సమయాలలో నిల్వ చేసుకునేందుకు వీలుగా రూ.40 లక్షలతో బహుళార్థ సాధక గోడౌన్ నిర్మించారు. కళ్లముందు అభివృద్ధి పనులు శరవేగంగా ముందుకు సాగుతుండటం చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారు.

ముంగిటకే ప్రభుత్వ సేవలు

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సర్కారు వలంటీర్ వ్యవస్థ ద్వారా ముంగిటకే ప్రభుత్వ సేవలు తీసుకొచ్చింది. పింఛన్లు, రేషన్ సరుకులు నేరుగా లబ్ధిదారుల ఇంటికే అందుతున్నాయి. గతంలో 1బీ, అడంగల్, బర్త్ సర్టిఫికెట్, డెత్ సర్టిఫికెట్ వంటి ధ్రువపత్రాలు ఇప్పుడు గ్రామ సచివాలయం ద్వారా అందుతున్నాయి. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, పంటల సమాచారం అంతా గ్రామంలోని రైతు భరోసా కేంద్రాల్లో లభ్యమవతున్నాయి. గతంలో వీటి కోసం సుదూరంగా ఉండే మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి తీసుకోవాల్సి వచ్చేవి. మూడు గ్రామాల ప్రజలు గడిచిన నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల ద్వారా ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా రూ.9,03,49,599, పరోక్ష నగదు బదిలీ ద్వారా రూ.3,82,51,715 నిధులు అందించారు.




రాగెప్పగారిపల్లిలో నిర్మించిన సీసీ రోడ్డు , అమగొండపాళ్యంలో గ్రామ సచివాలయం

అమగొండపాళ్యం పంచాయతీ జనాభా	1870
రేషన్ కార్డులు	552
అమ్మ ఒడి లబ్ధిదారులు	206
వైఎస్సార్ పెన్షన్ కానుక లబ్ధిదారులు	311
రైతు భరోసా లబ్ధిరులు	340
సున్నా వడ్డీ పంట రుణాలు	250
ఆసరా లబ్ధిదారులు	287
సున్నా వడ్డీ లబ్ధిదారులు	371
జగనన్న విద్యాకానుక లబ్ధిదారుల సంఖ్య	144
వైఎస్సార్ చేయూత లబ్ధిదారుల సంఖ్య	148

ఎన్నడూ ఇంత అభివృద్ధి జరగలేదు



అమగొండపాళ్యం పంచాయతీ పరిధిలో గతంలో ఎన్నడూ ఇంత అభివృద్ధి జరగలేదు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నాలుగున్నరేళ్లలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టింది. గ్రామంలో సచివాయం, ఆర్‌బీకే, మిల్క్ కూలింగ్ యూనిట్లు నిర్మించారు.

– రామచంద్ర, సర్పంచ్, అమగొండ పాళ్యం

మత్స్యకారుల సంక్షేమానికి చర్యలు



ధర్మవరం చెరువులో చేపపిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



సీబీఆర్‌లోకి చేప పిల్లలను వదులుతున్న ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి

ధర్మవరం అర్బన్: మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో పీఎంఎంఎస్‌వై పథకం కింద 1.38 లక్షల చేప పిల్లలను సోమవారం ధర్మవరం చెరువు మొదటి మరువ వద్ద ఎమ్మెల్యే చేతుల మీదుగా నీటిలో వదిలారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చేప పిల్లలు నాలుగైదు నెలల్లోనే పెద్దవైపోతాయన్నారు. చేపపిల్లల ఉత్పత్తి పెరిగి చెరువు సంఘం సభ్యులకు జీవనోపాధి లభిస్తుందన్నారు. చేపపిల్లలను వదిలినందుకు చెరువు సంఘం సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, సహాయ మత్స్యశాఖ పర్యవేక్షకులు జ్యోతి, అసిస్టెంట్ హెప్సిబా, ధర్మవరం మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షుడు రాజప్ప, ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సహాయకుడు బోయ శివ, మున్సిపల్ వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి, కౌన్సిలర్ పెనుజూరు నాగరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు తొండమల రవి, బోయ నరసింహులు, వడ్డే శ్రీనివాసులు, రంగుల నారాయణ, కొడవండ్లపల్లి నారాయణస్వామి, బోయ రాజా, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

సీబీఆర్‌లోకి చేప పిల్లలు

తాడిమర్రి: పెద్దకోట్ల సమీపంలోని చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్(సీబీఆర్)లో సోమవారం మత్స్యశాఖ ఏడీ చంద్రశేఖర్‌రెడ్డి, చౌడేశ్వరి మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు సూరి, కార్యదర్శి శివతో కలసి ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి 10 లక్షల చేప పిల్లలను వదిలారు. ఎంపీపీ మాట్లాడుతూ మత్స్యకారుల కుటుంబాలను ఆదుకోవడం కోసం ప్రభుత్వం ఏటా లక్షలాది చేప పిల్లలను నీటిలో వదులుతోందన్నారు. మత్స్యకారులకు రాయితీపై వలలు, నాటు పడవలు అందజేస్తోందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఐదేళ్ల పాటు మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా అప్పటి ఎమ్మెల్యే అడ్డుకున్నారని గుర్తు చేశారు. దీంతో మత్స్యకారులు కుటుంబ పోషణకు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాగానే ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ప్రత్యేక కృషితో సీబీఆర్‌లో చేపలు పట్టుకోవడానికి అవకాశం కల్పించారన్నారు. దీంతో మత్స్యకారులు సంతోషంగా జీవనం సాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీరాములు, చౌడప్ప, శివయ్య, చంద్ర, నరసింహులు, సాంబశివుడు, వరద, ప్రభాకర్‌రెడ్డి తదితర మత్స్యకారులు పాల్గొన్నారు.

ఫ్యాన్ ప్రభంజనం కొనసాగాలి

నల్లమాడ: ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ ప్రభంజనం కొనసాగాలలని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సతీమణి దుద్దుకుంట అపర్ణారెడ్డి పిలుపునిచ్చారు. దొన్నికోట గ్రామ పంచాయతీలోని జొగ్గలపల్లి, డీ.రామాపురం, సుబ్బరాయునిపల్లి గ్రామాల్లో ఆమె సోమవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ చేపట్టిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలతో కూడిన కరపత్రాలను అందజేసి ఓట్లు అభ్యర్థించారు. జగన్ పాలనలోనే అన్ని వర్గాలకూ సమన్యాయం జరుగుతోందన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దుద్దుకుంట అపర్ణారెడ్డి

మృతురాలికి నివాళి: డీ.రామాపురంలో గంగప్ప భార్య నారాయణమ్మ (50) అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం ఎమ్మెల్యే సతీమణి దుద్దుకుంట అపర్ణారెడ్డి గ్రామానికెళ్లి నారాయణమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీలర్ వెంకటరమణ, బీ.రామచంద్ర, శ్రీనివాసులు, నాగరాజు, హరి, మల్లేష్, రాజేశ్వరి, శ్రీనివాసులు, శంకర, రామమూర్తి, గంగప్ప, రమణ, గంగులప్ప, లక్ష్మీనారాయణ, రామ్మోహన్, చెన్నకేశవులు, మహేంద్ర, గంగాద్రి తదితరులు పాల్గొన్నారు.

నేడు దొన్నికోట పంచాయతీలో ప్రచారం

నల్లమాడ: దొన్నికోట పంచాయతీలోని దొన్నికోట, గూడమేకలపల్లి, డీ.చెర్లోపల్లి గ్రామాల్లో మంగళవారం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సతీమణి దుద్దుకుంట అపర్ణారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె.సూర్యనారాయణ తెలిపారు.

శుభకార్యం

అమడగూరు: కంచరోళ్లపల్లిలో సొసైటీ అధ్యక్షుడు సూర్యనారాయణరెడ్డి నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి హాజరయ్యారు. ఆయనతో పాటు ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, జెడ్పీటీసీ భర్త శివశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల సేవలు ఎనలేనివి



దంపెట్లలో అవార్డులందుకున్న వలంటీర్లు



కొత్తపేటలో వలంటీర్లను సన్మానిస్తున్న దృశ్యం

కదిరి టౌన్: సచివాలయ వలంటీర్ల సేవలు ఎనలేనివని వక్తలు కొనియాడారు. పట్టణంలోని పదో వార్డులో సోమవారం 'వలంటీర్లకు వందనం' నిర్వహించారు. విద్య, సంక్షేమ కార్యదర్శి కార్తీక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కౌన్సిలర్ కేఎస్ దిల్షాద్‌ఉన్నీసా హాజరయ్యారు. వార్డు పరిధిలోని వలంటీర్ దర్బారున్నీసాకు సేవా వజ్ర పతకం, మరో 12 మంది వలంటీర్లకు సేవా మిత్ర పతకం అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు బహద్దీన్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సేవా వారధి వలంటీర్లు

బత్తలపల్లి: ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా వలంటీర్లు నిలిచారంటూ వైస్ ఎంపీపీ గజ్జెల వెంగళరెడ్డి, దంపెట్ల సర్పంచ్ చల్లా కరుణాకర్‌నాయుడు కొనియాడారు. సోమవారం దంపెట్ల సచివాలయ ఆవరణలో 'వలంటీర్లకు వందనం' కార్యక్రమం ద్వారా వలంటీర్లను సన్మానించారు. వైస్ ఎంపీపీ, సర్పంచ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో కార్యదర్శి భారతి పాల్గొన్నారు.

వలంటీర్లకు ఘన సన్మానం

ధర్మవరం అర్బన్: పట్టణంలోని కొత్తపేట సచివాలయంలో సోమవారం వలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ వైస్ చైర్మన్ షంషాద్ బేగం, వార్డు ఇన్‌చార్జ్ చాంద్‌బాషా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వలంటీర్ల సేవలను కొనియాడారు.

పంచలోహ విగ్రహాల వితరణ

ఓడీచెరువు : మండల కేంద్రంలోని బస్టాండు సమీపంలో గల శివాలయానికి బొడ్డు నాగరాజు, అరుణమ్మ దంపతులు, బొడ్డు నటరాజు కుటుంబ సభ్యులు గణపతి, పార్వతీపరమేశ్వరుల పంచలోహ విగ్రహాలను వితరణ చేశారు. తొలుత బొడ్డు నాగరాజు స్వగృహం నుంచి ఊరేగింపుగా శివనామ స్మరణతో శివాలయానికి చేరుకున్నారు. పంచలోహ విగ్రహాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించిన తర్వాత భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు.

గుడికి వితరణ

కదిరి అర్బన్: విశాఖపట్నంకు చెందిన సంగాల గోపీ, మర్లమ్మ దంపతులు కేఎస్‌పాళెంలోని సీతారాముల గుడికి శఠగోపం, పంచలోహపాత్ర, హారతి పళ్లెంను సోమవారం వితరణ చేశారు. కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

5న పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవం

ధర్మవరం అర్బన్: పట్టణంలోని చెరువుకట్ట సమీపంలోని కాశీ విశాలాక్షి సహిత కాశీ విశ్వనాథస్వామి ఆలయంలో మార్చి ఐదో తేదీన పార్వతీ పరమేశ్వరుల కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నామని ప్రధాన అర్చకులు కైప ద్వారకనాథ్‌శర్మ తెలిపారు. కల్యాణోత్సవ కరపత్రాలను సోమవారం ఆలయంలో శివమాలధారులతో కలిసి ప్రధాన అర్చకులు విడుదల చేశారు. ఐదో తేదీ సాయంత్రం 6.30 నుంచి 7.30 గంటల వరకు పార్వతీ పరమేశ్వరుల కల్యాణ మహోత్సవం, 6న సాయంత్రం 6.30 గంటలకు పురవీధుల్లో గ్రామోత్సవం ఉంటుందన్నారు.

ఈఓ బాధ్యతల స్వీకరణ



ఈఓ అబ్దుల్ మునాఫ్

తలుపుల: తలుపుల పంచాయతీ కార్యాలయ ఈఓగా జె.అబ్దుల్ మునాఫ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన రొళ్ల నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న మాధవరెడ్డి బెళుగుప్పకు బదిలీ అయిన విషయం విదితమే. నూతన ఈఓ అబ్దుల్ మునాఫ మాట్లాడుతూ పంచాయతీ సిబ్బంది సహకారంతో తాగునీటి సరఫరా, పారిశుధ్యం మెరుగుకు కృషి చేస్తానన్నారు.


ఓంకారేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

బత్తలపల్లి: మాఘమాస సోమవారాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీలలితా త్రిపుర సందరీ సమేత ఓంకారేశ్వరాలయంలో ప్రధాన అర్చకులు కేశవస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బత్తలపల్లికి చెందిన ధ్యాన గురువు మదనాపు కొండన్న, నిర్మల, కృపాకర్, రాణి దంపతులచే శివమాలధారులకు అన్నదానం చేశారు. అన్నదాతలను ఆలయంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి రామాంజనేయులు, బిల్లే సూరి, జాంపుల అజయ్‌చౌదరి, మదనాపు రమేష్, శివమాలధారులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

ఓడీచెరువు : వణుకువారిపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త దేరంగుల రామకృష్ణ గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తనయుడు కిషన్‌రెడ్డి సోమవారం గ్రామానికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యలను ఓదార్చి, ధైర్యం చెప్పి.. కొంత ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ సాజియా, వైఎస్సార్‌సీపీ నాయకులు శివారెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గంగమ్మ విగ్రహ ప్రతిష్ట



యాతం బావి గంగమ్మ

నల్లచెరువు: దేవిరెడ్డిపల్లిలో నూతనంగా నిర్మించిన యాతం బావి గంగమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట సోమవారం వైభవంగా జరిగింది. కార్యక్రమానికి గ్రామస్తులతో పాటు మండల వ్యాప్తంగా ఉన్న భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. భక్తులకు నిర్వాహకులు అన్నదానం చేశారు.

క్లుప్తంగా

నేడు వేపరాలలో 'ఆరోగ్య సురక్ష'

గాండ్లపెంట: వేపరాల సచివాలయంలో మంగళవారం 'జగనన్న ఆరోగ్య సురక్ష' వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రామానాయక్ సోమవారం తెలిపారు. ప్రత్యేక వైద్యుల బృందం పాల్గొని వైద్యసేవలు అందిస్తారన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ముళ్లపొదల్లో సూట్‌కేస్



పోలీసుల ఆధీనంలో ఉన్న సూట్‌కేస్, అందులోని దుస్తులు

బత్తలపల్లి: యర్రాయపల్లి – సంజీవపురం మధ్య రహదారి పక్కన ముళ్లపొదల్లో సూట్‌కేస్ కనిపించింది. సోమవారం ఓ ప్రయాణికుడు ఈ సూట్‌కేసును గుర్తించి పోలీసులకు అప్పగించాడు. ఇందులో చిన్నపిల్లలు, ఆడవారి దుస్తులు మాత్రమే ఉన్నాయని పోలీసులు తెలిపారు. బాధితులు పోలీసుస్టేషన్‌లో సంప్రదిస్తే సూట్ కేస్ అందజేస్తామని చెప్పారు.

హ్యాండ్ బాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ



ఝాన్సీరాణిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ స్మిత

కదిరి అర్బన్: నంద్యాలలో జరిగిన రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో కదిరి ఎస్టీఎస్‌ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బీకామ్ విద్యార్థిని ఝాన్సీరాణి ఉత్తమ ప్రతిభ కనబరచి శ్రీసత్యసాయి జిల్లాను మూడో స్థానంలో నిలిపిందని ప్రిన్సిపాల్ డాక్టర్ స్మిత తెలిపారు. తమ విద్యార్థిని రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించడం గర్వంగా ఉందని పీడీ నరసింహాచారి, పలువురు అధ్యాపకులు సోమవారం కళాశాలలో అభినందించారు.

సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

అమడగూరు: సచివాలయ ఉద్యోగులు తమ పరిధిలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఎంపీడీఓ అశోక్‌కుమార్‌రెడ్డి సూచించారు. సోమవారం ఆయన అమడగూరు గ్రామ సచివాలయాన్ని తనిఖీ నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ వలంటీర్లు సంబంధిత గృహాల్లోని సమస్యలను ఉద్యోగుల దృష్టికి తీసుకొచ్చి వాటిని పరిష్కరించి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్నారు. కార్యక్రమంలో జూనియర్ సహాయకులు శ్రీనివాసాచారి, కార్యదర్శి చంద్ర పాల్గొన్నారు.

చేతులు శుభ్రం చేసే యంత్రం ప్రారంభం

ధర్మవరం అర్బన్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం చేతులు శుభ్రం చేసే యంత్రాన్ని కమిషనర్ రామ్‌కుమార్ ప్రారంభించారు. కమిషనర్ మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చే ప్రజలు, అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా ఈ మిషన్ ద్వారా చేతులు శుభ్రం చేసుకుంటే.. కరోనా లాంటి వైరస్ వ్యాప్తిని అరికట్టవచ్చన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్‌రెడ్డి, టీపీఆర్‌ఓ సుబ్బరాయుడు, సీఎంఎం వెంకటేషులు, సమాఖ్య లీడర్లు, మున్సిపల్ ఈఈ సత్యనారాయణ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మంచిపేరు తేవాలి

పుట్టపర్తి టౌన్: విధులు బాధ్యతగా నిర్వర్తించి పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని ఎస్పీ మాధవరెడ్డి సూచించారు. నంద్యాలలో ఎస్ఐగా పనిచేస్తున్న రాజ్‌కుమార్ సీఐగా పదోన్నతి పొంది శ్రీసత్యసాయి జిల్లాకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన ఎస్పీని చాంబర్‌లో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు.

అర్చకునికి గౌరవ డాక్టరేట్



గౌరవ డాక్టరేట్ అందుకుంటున్న అర్చకం కుమార్ రాజాచార్యులు

కదిరి టౌన్: ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఉప ప్రధానార్చకులు అర్చకం కుమార్ రాజాచార్యులకు గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. ధర్మశాస్త్రాల్లో విశేష ప్రతిభ, పాతికేళ్లుగా లక్ష్మీనృసింహునికి నిత్య కైంకర్యములు చేస్తూ ధర్మ ప్రచారానికి తనవంతు కృషి చేసినందుకు గాను ఆయనకు కోల్‌కతాలో ఇటీవల జరిగిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓరియంటల్ హెరిటేజ్ యూనివర్సిటీ 45వ వార్షిక ఇంటర్నేషనల్ సెమినార్‌లో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. గౌరవ డాక్టరేట్ అందుకోవడం సంతోషంగా ఉందని కుమార్ రాజాచార్యులు సోమవారం మీడియాతో పేర్కొన్నారు.

ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి



జ్ఞాన యాత్రలో పాల్గొన్న ఆర్డీటీ సిబ్బంది, గ్రామస్థాయి సంఘం లీడర్లు

ఎన్పీకుంట: గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దడంలో ప్రజలే ప్రధాన బాధ్యత తీసుకోవాలని గాండ్లపెంట ఆర్డీటీ ఏటీఎల్ టి.కృష్ణ సూచించారు. మండలంలోని 12 గ్రామాల నుంచి 42 మంది గ్రామస్థాయి సంఘం లీడర్లకు ఆర్డీటీ, ఆర్‌వైడీటీ ఆధ్వర్యంలో ఈ నెల 22 నుంచి 25వ తేదీ వరకు విజ్ఞాన యాత్ర చేపట్టారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చేత ఆదర్శ గ్రామంగా గుర్తింపు పొందిన 'గంగాదేవి పల్లి' గ్రామాన్ని సందర్శించారు. గ్రామాభివృద్ధి కోసం ఏర్పాటైన కమిటీల లీడర్ల బాధ్యతలు, ప్రణాళికల గురించి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారని, అలాగే గ్రామంలో ఆరుబయట మల, మూత్ర విసర్జన నిషేధం, మహిళలు, వితంతువుల సంక్షేమం, గ్రామ పరిశుభ్రత, పచ్చదనం, విద్య తదితర విషయాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని, వారు పాటించిన పద్ధతులను గ్రామాల్లో అవలంబించి ఆదర్శంగా తీర్చిదిద్దుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని ఆర్డీటీ ఏటీఎల్ సూచించారు. కార్యక్రమంలో రాయలసీమ డెవలప్ ట్రస్ట్ సభ్యులు ధనలక్ష్మి, నరసింహులు, సీఓలు గంగాద్రి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కౌ లిఫ్టర్ అందజేత

తనకల్లు: బాలసముద్రంలో వందేమాతం టీం ఆధ్వర్యంలో సోమవారం కౌ లిఫ్టర్‌ను అందజేశారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ హరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ లేవలేని స్థితిలో ఉన్న పశువులకు కౌ లిఫ్టర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కౌ లిఫ్టర్ సహాయంతో పాడి పశువుల ప్రాణాలను కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. శివాలయంలో కౌ లిఫ్టర్ అందుబాటులో ఉంటుందని, అవసరమైన పాడిపశువుల రైతులు సద్వినియోగం చేసుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో వందేమాతరం టీం సభ్యులు రమేష్, రవీంద్ర, భాస్కర్, సత్య, రమణ, బాలకృష్ణ, విశ్వనాథ్, బాదుల్లా, నవీన్, షాకీర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.